షయము నెం.42

రి.క.నెం.927/83-డి1.

విషయము :- నగరాభివృద్ధి సంస్థ - విశాఖపట్నం - మువ్వలవానిపాలెం రిక్రి-యేషను క్లబు వారికి కేటాయించిన స్థలము - డబ్బు కట్టని కారణముగా రద్దుపరచు విషయమై.

---

మువ్వలవానిపాలెం రిక్రియేషను క్లబు, విశాఖపట్నం-17 కార్యదర్శి తమ క్లబు మువ్వలవానిపాలెంలో ఆట పాటలు సంగీత కార్యక్రమములు నిర్వహించుటకు స్థలము కేటాయించవలసినదిగా కోరియున్నారు.

నగరాభివృద్ధి సంస్థ కమిటీ తీర్మానం నెం.152, తే/24-02-1987దిలో 495 చ.గ.ల స్థలమును సెక్టారు-6లో 30 సంవత్సరములు అద్దె ప్రాతిపదికపై కేటాయించి యున్నారు. గజమునకు రూ.100/- వాయిదా క్రిందను మరియు గజమునకు రూ.1/-లు చొప్పున సంవత్సరమునకు నిర్ణయించడమైనది.

మువ్వలవానిపాలెం కోలనీ రిక్రియేషను క్లబు కార్యదర్శిని వాయిదా మొత్తం రూ.49,500/- ను మరియు ఒక సంవత్సరము అద్దెకి రూ.495/-లు ముందుగా తే/10-05-1987 దిలోగా చెల్లించవలసినదిగా ఈ ఆఫీసు కార్యావర్తనము నెం.రి.క. 927/83-డి1, తే/09-04-1987దిలో కోరడమైనది.

సదరు క్లబు కార్యదర్శి పై నుదహరించిన మొత్తమును యిచ్చిన కాలపరిమితిలో చెల్లించ లేకపోగా ఒక నెల కాలము సదరు సొమ్మును చెల్లించుటకు అనుమతి కోరియున్నారు.

సదరు క్లబు వారు రూ.49,995/-లను యిచ్చిన కాలపరిమితి తే/10-05-1987దిలో చెల్లించ లేకపోయినందున పై కేటాయింపు రద్దు విషయమై కేటాయింపుల విభాగము మరియు నగరాభివృద్ధి సంస్థ సర్వ సభ్య సమావేశము ముందుంచడమైనది.

42 ఈ సమస్యను పోలిన అంశములు ఏమైనా యున్నచో క్షుణ్ణంగా పరిశీలించవలసినదిగా ఉపాధ్యక్షుల వారిని కోరుచూ తీర్మానించడమైనది.

అధ్యక్షులు.